

సంగారెడ్డి జిల్లాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ఈరోజు కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించారు.

02



బుధవారం 04 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:07



రెవెన్యూ సేవలలో అలసత్వాన్ని సహించేదిలేదు ..కలెక్టర్

- వెల్దుర్తి తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

- రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి రీసర్వే లక్ష్యం

- కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 3

మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

రెవెన్యూ సేవలలో అలస త్వాన్ని సహించేది లేదని పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా తాసిల్దారు చిత్తశుద్ధితో పని చేయాలి భూముల రీ సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యాన్ని వీడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ తాసిల్దారులనుహెచ్చరించారు.మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో భూధార్, ల్యాండ్ రీ సర్వే, ధాన్యం కొనుగోలు, త్రిబుల్ ఆర్ , ప్రజావాణి పెండింగ్ సమస్యలు, సంబంధిత రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు తాసిల్దారులతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.

వివరాలు 2లో





శంకరంపేట-ఆర్, చేగుంట పోలీస్ స్టేషన్లపై అదనపు ఎస్పీ ఆకస్మిక తనిఖీలు





- నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలి- డ్రగ్స్, సైబర్ నేరాలపై పతి గ్రామంలో అవగాహన కల్పించాలి

- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

నవంబర్ 3 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి:

నేరాల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన శంకరంపేట-ఆర్, చేగుంట పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు.

వివరాలు 2లో



భూసుపోషణ, భూసంరక్షణపై రైతులకు అవగాహన.....

- ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలు సాగు చేయాలి....

కొల్చారం,నవంబర్ 03(ప్రజా జ్యోతి)

రైతులు భూమి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలని వ్యవసాయ అధికారులు సూచించారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలో 'ఖేతి బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు భూసుపోషణ, భూసంరక్షణ, పంటల సాగు విధానాలపై అవగాహన కల్పించారు.

వివరాలు 2లో

సత్యాన్వేషణ మహాసభలను విజయవంతం చేయాలి

- గోడపత్రిక ఆవిష్కరించిన

దైవజనులు అమరుపాల్

జహీరాబాద్, నవంబర్ 03(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నవంబర్ 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించ నున్న 21వ వార్షికోత్సవ సత్యాన్వేషణ మహా సభలను విజయవంతం చేయాలని దైవజనులు అమరుపాల్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మహాసభలకు సంబంధించి న గోడపత్రికను జహీరాబాద్ పట్టణంలోని రాజా ప్యాలెస్ లో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. మానవ భవిష్యత్తు ఎలా ఉండ బోతుంది ? అనే అంశంపై ముఖ్య ప్రసంగి కులుగా దైవజనులు కేఆర్ జాన్ ప్రత్యేక సందేశం అందించ నున్నట్లు తెలిపారు. సంగారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ గ్రౌండ్‌లో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు మూడు రోజుల పాటు సభలు ప్రారంభమవు తాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఆధ్యాత్మిక సత్యాన్వేషణ మహాసభలకు జహీరాబాద్ ప్రాంతం నుండి ప్రజలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రాయికోటి నర్సింలు, ఆత్మకూరు జ్ఞానం సదాశివ పేట వారు తదితరులు పాల్గొన్నారు.



అల్లాపూర్‌లో భూముల సర్వే ప్రారంభం

రాయికోడ్ నవంబర్ 03 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో భూముల సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. ఎమ్మార్వో ఆశాజ్యోతి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో భూములను పరిశీలిస్తూ సర్వే చేపట్టారు.భూముల వివరాలు,సరిహద్దులను పరిశీలించి సంబంధిత రికార్డులతో సరిపోల్చే ప్రక్రియను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చరణ్ కుమార్,రెవెన్యూ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.



రెవెన్యూ సేవలలో అలసత్వాన్ని సహించేదిలేదు ..కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ పరమైన అంశాలలో పక్కా ప్రణాళికతో పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. రెవెన్యూ సేవలలో ఆలస్యాన్ని సహించేది లేదని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. భూముల సమగ్ర రీ-సర్వే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మరియు భూ రికార్డుల్లో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను మెదక్ జిల్లాలో క్షేత్రస్థాయిలో పటిష్టంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. -సర్వే లక్ష్యాలు, ప్రక్రియ, రైతులకు కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించి వారి సహకారం పొందాలని సూచించారు.భూ రీ సర్వే విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా రైతులకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలోనే సరిహద్దుల గుర్తింపు జరపాలి. అనిచెప్పారు.విధుల్లో నిర్లక్ష్యం వహించే తాసిల్దారుల దగ్గర నుండి మండల సర్వేయర్లు లేదా లైసెన్స్‌డ్ సర్వేయర్లపై కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే సస్పెన్షన్ వేటు వేస్తామని హెచ్చరించారు. ఆధార్ కార్డు తరహాలోనే ప్రతి భూభాగానికి 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య అయిన భూదారి నెంబర్ను కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు రీ-సర్వే ఆధారంగా భూదార్ నెంబర్, ల్యాండ్ బేస్డ్ మ్యాప్ (ఎల్ బి ఎం) అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్తులో భూముల కయవిక్రయాల్లో ఎలాంటి ఫోర్జరీలకు తావులేకుండా పక్కాగా రికార్డులు రూపొందుతాయని స్పష్టంచేశారు. పెండింగ్ కోర్టు కేసులు - రెవెన్యూ వివాదాలు వివిధ కోర్టుల్లో మరియు ట్రిబ్యునళ్లలో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల కేసులకు సంబంధించి రెవెన్యూ అధికారులు తగిన రికార్డులతో కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అటవీ మరియు రెవెన్యూ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు ఉన్న భూములపై జాయింట్ ఫీల్డ్ సర్వేలు నిర్వహించి, శాస్త్రీయ పద్ధతిలో సరిహద్దులను ఖరారు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న అర్హులైన పేదలకు జీవో 59 కింద ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. క్షేత్రస్థాయి పరిశీలనను క్షుణ్ణంగా పూర్తి చేసి, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిజమైన లబ్ధిదారుల దరఖాస్తులను మాత్రమే ఆమోదించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగాపరిష్కరించాలని తహసీల్దార్లను

సంగారెడ్డి జిల్లాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ఈరోజు కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించారు.

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: ?

కారాగార సందర్శనలో భాగంగా ఆమె జైలులోని వివిధ విభాగాలను తనిఖీ చేసి, ఖైదీలకు అందుతున్న ప్రాథమిక సౌకర్యాలు, వైద్య సహాయం, పారిశుద్ధ్యం మరియు తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. అనంతరం ఖైదీలతో నేరుగా ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా మాట్లాడిన కార్యదర్శి బి. సౌజన్య... ఖైదీలందరికీ ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. న్యాయపరమైన చిక్కులు లేదా సమస్యలు ఉన్నవారు ధైర్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. ఖైదీలు తమ సమస్యలను స్వేచ్ఛగా విన్నవించుకోవాలని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.?ఖైదీలలో చట్టంపై అవగాహన పెంపొందించడంతో పాటు, శిక్షాకాలం పూర్తయి విడుదలైన తర్వాత సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని జైలు అధికారులకు ఆమె సూచించారు.?ఈ సందర్శన కార్యక్రమంలో జైలు అధికారులు మరియు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

భూసుపోషణ, భూసంరక్షణపై రైతులకు అవగాహన.....

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్వేత మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు.అలాగే రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూమి సహజ సారాన్ని కాపాడుకోవాలని తెలిపారు. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతుల్లో భాగంగా పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం, జీవ ఎరువులు, సూక్ష్మ పోషకాలను అవసరానికి అనుగుణంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని వివరించారు. మట్టి నమూనాల సేకరణ, పరీక్షల విధానాన్ని రైతులకు వివరించి, నేల పరీక్షల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తూ సమతుల్య ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. తద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు భూమి సారాన్ని దీర్ఘకాలం కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి గౌతమి, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

శంకరంపేట-ఆర్, చేగుంట పోలీస్ స్టేషన్లపై అదనపు ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

మొదటిపేజీ తరువాయి



డ్రగ్స్ దుష్పరిణామాలు, సైబర్ నేరాలపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చైతన్యపరచాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ తనిఖీలలో తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్, శంకరంపేట-ఆర్ ఎస్ఐ శివనందం, చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగా ఆలోచించే వారికే పోటీ ప్రపంచంలో అవకాశాలు

- విద్యార్థుల్లో వ్యవస్థాపక స్ఫూర్తిని నింపిన బీవీఆర్ఐటీ బృందం

- పీఎం శ్రీ పాఠశాలలో

150 మంది విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణాత్మక తరగతి





వెల్దుర్తి (ప్రజాజ్యోతి) నవంబర్ 03:

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని నూతన ఆవిష్కరణల దిశగా నడిపించడమే లక్ష్యంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీఎం శ్రీ పాఠశాలల డైస్ కార్యక్రమంలో భాగంగా బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (డీఎ=x), నర్సాపూర్ ఆధ్వర్యంలో 8, 9 తరగతులకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులకు ఆవిష్కరణలు, వ్యవస్థాపక దృక్పథంపై ప్రేరణాత్మక తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీవీఆర్ఐటీ అధ్యాపకులు డా. పి. చంద్రబాబు, డా. కె. శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో పుస్తక జ్ఞానంతో పాటు సృజనాత్మక ఆలోచనలు, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు ఎంతో కీలకమని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే నూతన ఆలోచనలు, పరిశోధనా దృక్పథం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, భవిష్యత్తులో ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని వక్తలు ఆకాంక్షించారు. పట్టుదల, నిరంతర కృషి, వినూత్న ఆలోచనలతో సాధారణ స్థాయి నుంచి అసాధారణ విజయాలు సాధించిన తెలుగు ప్రముఖుల స్ఫూర్తిదాయక విజయగాథలను వివరించి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.తమ గ్రామంలో, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి సులభమైన, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలను అన్వేషించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి సమస్యలోనూ ఒక కొత్త ఆవిష్కరణకు అవకాశం ఉంటుందని, ప్రశ్నించే తత్వం, ఆసక్తి, ప్రయోగాత్మక ఆలోచనలే భవిష్యత్తు విజయాలకు పునాదులని తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన చర్చలు, వివిధ కార్యకలాపాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. సాంబయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన కందిపప్పు అందించాలి

- అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్ 3 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

టెండర్ లో కోడ్ చేసిన గుత్తేదారులు అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన కందిపప్పు అందించాలని అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా, శిశు , వికలాంగుల మరియు వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ నగేష్ముఖ్యఅతిథిగా టెండర్ల ప్రక్రియ పారదర్శ కంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ 1076 అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కందిపప్పు వన్ కేజీ ప్యాక్ సరఫరా చేయుటకు ఆసక్తిగల ప్రభుత్వ వాణిజ్య పనుల శాఖ నందు రిజిస్టర్ అయిన మిల్లర్స్ హోల్సేల్ గవర్నమెంట్ ఏజెన్సీస్ వ్యాపారస్తుల నుండి గతంలోనే టెండర్కు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు తద్వారా ఈరోజు టెండర్ల కార్యక్రమం నిర్వహించి సమర్థత గల వ్యాపారస్తులకు నాణ్యమైన కందిపప్పు అందించేందుకు టెండర్లు దక్కించుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి హేమ భార్గవి, పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, మేనేజర్ జగదీష్, డీఈఓ రాజు, రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి సంబంధిత గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.





వ్యవసాయ పనుల్లో అపశ్రుతి.. హార్వెస్టర్ కింద పడి రైతు మృతి

- వెల్దుర్తి ఎస్సై కరుణాకర్ రెడ్డి

వెల్దుర్తి,(ప్రజాజ్యోతి)నవంబర్ 03:

వరి కోతలతో సందడిగా ఉండాల్సిన వ్యవసాయ క్షేత్రంలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. హార్వెస్టర్ కింద పడి ఓ కౌలు రైతు ప్రాణాలు కోల్పోయిన హృదయ విదారక ఘటన వెల్దుర్తి మండల పరిధిలోని





పెద్దమ్మగడ్డ తాండాలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, పెద్దమ్మగడ్డ తాండాకు చెందిన లంబాడి శంకర్ నాయక్ (46), గత పదేళ్లుగా కొండాటి అనుమంతరావుకు చెందిన మూడు ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో తన పొలంలో పండించిన వరి పంటను కోయించేందుకు మంగళవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో గ్రామానికి చెందిన హార్వెస్టర్ను పొలానికి తీసుకువచ్చాడు.వరి కోత పనులు కొనసాగుతున్న సమయంలో హార్వెస్టర్ ఆపరేటర్ వాహనాన్ని వెనుకకు తీసుకువెళ్తుండగా ప్రమాదవశాత్తు శంకర్ నాయక్ హార్వెస్టర్ కింద పడిపోయాడు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.రైతు మృతితో పెద్దమ్మగడ్డ తాండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య లంబాడి బుజాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి ఎస్ఐ బి. కరుణాకర్ రెడ్డి తెలిపారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

- 11 మంది అరెస్ట్.. రూ.12,010 నగదు,

10 మొబైల్ ఫోన్లు స్వాధీనం

రాయికోడ్ నవంబర్ 03 (ప్రజా జ్యోతి):

మండలంలో పేకాట కార్యకలాపాలపై పోలీసులు కొరడా ఝుళిపించారు.విశ్వసనీయ సమాచారం మేరకు షాపూర్, పాంపాడ్ గ్రామాల శివార్లలో నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై మంగళవారం పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో షాపూర్ గ్రామ శివారులో ఆరుగురు,పాంపాడ్ గ్రామ శివారులో ఐదుగురు కలిపి మొత్తం 11 మందిని అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రూ.12,010 నగదు,10 మొబైల్ ఫోన్లు,పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ చైతన్య కిరణ్ మాట్లాడుతూ.. మండలంలో ఎక్కడైనా పేకాట,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారితో పాటు సహకరించే వారిపైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పేకాటకు దూరంగా ఉండాలని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

జలసిరి పనులలో పురోగతి సాధించాలి - అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్ 3 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



విబి-జి రామ్ జి పథకం -- 'జలసిరి' పనుల పురోగతి సాధించాలని అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత ఎంపీడీవోలను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రజావాణి హాలులో మంగళవారం జిల్లాలోని గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న జలసిరి పనులు ఫారం పాండ్ ఇంకుడు గుంతలు వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం బోర్వెల్ రిఫ్రో సక్చర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,వికసిత భారత్ - గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధి మిషన్ హామీ పథకం" పథకం కింద లేబర్ పని దినాలు సంబంధిత అంశాలపై డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య సంబంధిత ఎంపీడీవోలతో. అదనపు కలెక్టర్ నగేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని పనులు మంజూరు చేసుకుని నవంబర్ 20 తేదీలోపు గ్రౌండింగ్ చేయాలని అన్నారు. జిల్లాలో 390 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్



నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందు కు పటిష్టంగా పనిచేయ లన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలి

- అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

- జిల్లా పౌర సరఫరాల అధికారి -నిత్యానంద్

నవంబర్ 3 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



మంగళవారం కమిషనర్, పౌర సరఫరాల శాఖ వారి ఆదేశాల మేరకు, మెదక్ పట్టణంలోని ఆర్వీదీప్ సూపర్ మార్కెట్, జి.వి. సూపర్ మార్కెట్‌తో పాటు ఇతర బియ్యం విక్రయ దుకాణాలలో మెదక్ జిల్లా పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలని సంబంధిత వ్యాపారులకు అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామన్నారు.

ప్రభుత్వం సూచించిన గరిష్ట విక్రయ ధరలు:



- బిపిటి / కె ఎన్ ఎం బియ్యం:కిలోకురూ. 66/-
- ఆర్ ఎన్ ఆర్ /తెలంగాణ సోనా బియ్యం: కిలోకు రూ. 74/-
- హెచ్ఎంటి / జె ఎస్ ఆర్ బియ్యం: కిలోకు రూ. 79/-

పై ధరలకు మించి బియ్యం విక్రయించరాదని వ్యాపారులను హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన ధరలను తప్పనిసరిగా పాటించాలని,నిబంధనలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి. నిత్యానందం, అసిస్టెంట్ పౌర సరఫరాల అధికారి ఎం.డి. అబ్దుల్ నిస్సార్, పౌర సరఫరాల శాఖ ఇన్స్పెక్టర్ తాటి నర్సింలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

యాసంగిలో వరికి స్వస్తి.. ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం

ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ముప్పు..

రైతులకు మండల వ్యవసాయ అధికారి వెంకటేశం .

కల్హేర్, సెప్టెంబర్ 3, ప్రజాజ్యోతి:



యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని కల్హేర్ మండల వ్యవసాయ అధికారి వి. వెంకటేశం సూచించారు. మండలంలోని మార్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం, యాసంగి పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం , వర్షపాతం లోటు కారణంగా భూగర్భ జలమట్టాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అధిక నీటి వినియోగం అవసరమయ్యే వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు.వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల శనగ, కుసుమ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయల పంటలను సాగు చేయాలని వివరించారు. భూగర్భ జలాలను సంరక్షించుకోవడంతో పాటు నీటి వినియోగాన్ని పొదుపుగా చేసుకుంటూ పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రైతులు తమ భూముల స్వభావం, అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిశీలించి అనువైన ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి టి. నాగేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



బి ఎల్ ఓ ల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి

- మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబుకు వినతిపత్రం

- జిల్లా సిఐటియు కోశాధికారి నర్సమ్మ

నవంబర్ 3 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

బి ఎల్ ఓ లకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మంగళవారం మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబుకు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రంఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ, అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జాబిన, శివరాణి మాట్లాడుతూ గత 2025బి2026 సంవత్సరాలకు సంబంధించిన ఓటరు నమోదు ప్రక్రియ, ప్రత్యేక సమగ్ర ఓటరు నమోదు (ఎస్ ఐ ఆర్) బి ఎల్ ఓ లకు పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంగన్వాడి డ్యూటీలు సమన్వయం చేసుకుంటూ అనేక అవస్తలు,ఇబ్బందులు ఎదుర్కొంటూ బి ఎల్ ఓపని చేసినప్పటికీ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిల్లులు చెల్లించక పోవడం అన్యాయమన్నారు .ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఓటర్ లిస్టు ఇస్తున్నారన్నారు. బి ఎల్ ఓ లకు పెండింగ్ బిల్లులు ఒక్కొక్కరికి రూ.,14,000/రూ ప్రభుత్వం నుండి రావాల్సిన అమౌంట్ రిలీజ్ అయిందని అధికారులు చెల్లించకుండా నిర్లక్షం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోభారతి,పద్మ,స్మరణ,శోభా,యాదమ్మ. తదితరులు పాల్గొన్నారు.



ఆకులతో జంతువుల ఆకృతుల తయారీ

- విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా వినూత్న కార్యక్రమం

కల్హేర్, నవంబర్ 3, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మూడో తరగతి విద్యార్థులకు 'యానిమల్స్ విత్ లీవ్స్' (ఆకులతో జంతువుల ఆకృతుల తయారీ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల ఆకులను ఉపయోగించి అందమైన జంతువుల ఆకృతులను రూపొందించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశీలనా నైపుణ్యం, ఊహాశక్తితో పాటు ప్రకృతిపై ఆసక్తిని పెంపొందించే ప్రయత్నం చేశారు. పాఠ్యాంశాలను ఆచరణాత్మకంగా నేర్చుకునేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు రూపొందించిన ఆకృతులను ఉపాధ్యాయులు అభినందించారు.



దళితుల పైన దౌర్జన్యమా దళితులపై దాడులను అరికట్టాలి

దళితులను పట్టించుకోని ప్రభుత్వం

నర్సాపూర్ తాసిల్దార్ కార్యాలయం లో సీనియర్ అసైటెంట్ కు వినతిపత్రం

నర్సాపూర్ 3 నవంబర్ (ప్రజాజ్యోతి)



నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ తాసిల్దార్ కార్యాలంలోదళిత సంఘాల నాయకులు సీనియర్ అసిస్టెంట్ అనిత కు మంగళవారం నాడు వినతిపత్రం అందజేత జిల్లాలో పండుగల సందర్భంగా దళితులపై దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలని కోరుతూ మెదక్ జిల్లాలో బోనాలు, బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా దళితులపై దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలని,కులవివక్షత పాటించిన వారిపై చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా దళితులపై దాడుల వ్యతిరేక పోరాట కమిటి విజ్ఞప్తి చేస్తుంది.జిల్లాలోని మనోహరాబాద్ మండలం కోనాయపల్లి,శివ్వంపేట మండలం నవాబ్ పేట్ గ్రామల్లో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా దాడి చేశారు.కుచారం గ్రామంలో దళిత మహిళా సర్పంచ్ ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనకుండా కుల వివక్షత పాటించి అవమానించారు.తుప్రాన్ మండలం వెంకటయపల్లి గ్రామంలో బోనాల సందర్భంగా గుడికి దళితులు వెళ్లే దారిని ముసివేశారు.వెల్దుర్తి మండలం ఎదులపల్లి గ్రామంలో దళిత మహిళా సర్పంచ్ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటే అడ్డుకుని అదనివ్వలేదు.తుప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో దళిత మహిళలు బతుకమ్మ ఆడినందుకు సాంఘిక బహిష్కరణ చేశారు.హవెలి ఘనపూర్ మండలాల్లో దళితులపై దాడి జరిగింది.పై ఘటనల్లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అయినా విచారణ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారు.దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతున్నాము.ఈ వినతిపత్రం అందజేతలో మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు కాలూరి సంజీవ నర్సాపూర్ మండల్ అధ్యక్షులు గోవు యాదగిరి జె మ్ మ్ రాష్ట్ర నాయకులు ఊరట్ల శివ మాల మహా నాడు నాయకులు తాళ.

సదాశివపేటలో ఏసీబీ దాడి రూ. 20 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన మండల వ్యవసాయ అధికారి



సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో అవినీతి నిరోధక శాఖ అధికారులు భారీ దాడి నిర్వహించారు. ఎరువుల వ్యాపారం నిరాటంకంగా సాగేందుకు లంచం డిమాండ్ చేసిన మండల వ్యవసాయ అధికారి జి. రమేష్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... ఫిర్యాదుదారుడి అల్లుడు నిర్వహిస్తున్న ఫెర్టిలైజర్ షాపును ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా వ్యాపారం సాగనిచ్చేందుకు ఏవో రమేష్ మొత్తం రూ. 30,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా అక్టోబర్ 19న మొదటి విడతగా రూ. 10,000 స్వీకరించారు.?మిగతా రూ. 20,000 నగదును మంగళవారం తన కార్యాలయంలో బాధితుడి నుంచి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి



లంచం సొమ్ము రూ. 20,000ను స్వాధీనం చేసుకున్నారు.ప్రభుత్వ విధులను దుర్వినియోగం చేస్తూ అక్రమంగా లంచం డిమాండ్ చేసిన ఏవో రమేష్‌ను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. నిందితుడిని హైదరాబాద్‌లోని రెండవ అదనపు ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

మహిళలు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి – డాక్టర్ కృపాలిలివి.ఐ.జి.

ఐకేపీ కార్యాలయంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

కల్హేర్, నవంబర్ 3, ప్రజాజ్యోతి:





మహిళలు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండటంతో పాటు, వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. మంగళవారం కల్హేర్ మండల ఐకేపీ కార్యాలయంలో మహిళల కోసం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కృపాలి మహిళలకు రొమ్ము క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రొమ్ములో గడ్డలు, ఆకృతిలో మార్పులు, ఇతర అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ జెబా.

మాట్లాడుతూ.. 14 సంవత్సరాలు పైబడిన బాలికలు, యువతులు, మహిళలు తమ శరీరంలో వచ్చే మార్పులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తు దశలో గుర్తిస్తే సకాలంలో చికిత్స పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఎలాంటి అనుమానాలు ఉన్నా మొహమాటపడకుండా సమీప ఆసుపత్రుల్లో మహిళా వైద్యులను సంప్రదించి వైద్య సలహాలు పొందాలని సూచించారు. అవగాహన, ముందస్తు పరీక్షలే వ్యాధిని ఎదుర్కోవడంలో కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీపీఎం (ఐబీ) కెన్నడీ మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం హెచ్‌డీ వెంకట్, ఏపీఎం వంశీకృష్ణ, సీసీలు కల్పన, బేబీ, రాములు, సమత, రాధిక, వీఓఏలు, వీఓ లీడర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు శనగ విత్తనాల పంపిణీ

- బస్తా ధర రూ 1,550.. పట్టా పాస్‌బుక్‌తో వచ్చి విత్తనాలు పొందాలి
- నీటిని పొదుపు చేస్తూ ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి: సర్పంచ్ మల్దోడ్డి శశికళ తుకారాం

కల్హేర్ , నవంబర్ 3, ప్రజాజ్యోతి:





సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ పూర్ గ్రామ సర్పంచ్ మల్దోడ్డి శశికళ తుకారాం మాట్లాడుతూ.. శనగ విత్తనాల బస్తా ధర రూ.1,550గా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను తీసుకొని సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ సెక్రటరీని సంప్రదించి తమకు అవసరమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.రాబోయే వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు వరికి బదులుగా శనగ వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ప్రభుత్వం సూచించిన పంటల సాగు విధానాలను రైతులు పాటించాలని అన్నారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు, లాభాలు పొందే పంటలను ఎంచుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ నీటి ప్రాధాన్యతను గుర్తించి అవసరమైన మేరకే వినియోగించుకోవాలని, నీటిని వృథా చేయకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పచ్చని చెట్లను పెంచుతూ ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించి భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించేందుకు గ్రామ ప్రజలు, రైతులు సమష్టిగా ముందుకు రావాలని సర్పంచ్ శశికళ తుకారాం కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మల్దోడ్డి విఠల్, చిట్యాల నారాయణ, కరుణాకర్, సహకార సంఘం సొసైటీ సెక్రటరీ బ్రహ్మం, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోమాత సృష్టికే మాత!

- గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి
- బర్దిపూర్ పీఠాధిపతుల డిమాండ్

జహీరాబాద్, నవంబర్ 03(ప్రజా జ్యోతి న్యూస్)



భారతీయ సంస్కృతిలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, హిందూ సంప్రదాయంలో గోవును తల్లిగా భావించి పూజిస్తారని దత్తగిరి మారాజు ఆశ్రమ పీఠాధిపతులు, అవధూత గిరి మహారాజ్, భారత్ మహా సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మహా మండలేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆశ్రమ ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో లలితా సహస్రనామ పారాయణం, యజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోమాతను జాతీయ సంపదగా గుర్తించి, రాజ్యాంగబద్ధమైన గౌరవం కల్పించాలని కోరారు. గోవుల సంరక్షణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి, చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని అభిప్రాయ పడ్డారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన సంతకాల సేకరణను విజయవంతం చేయాలని, ప్రతి గ్రామంలో విస్తృతంగా సంతకాలు సేకరించాలని భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తర భారతదేశానికి చెందిన ప్రకాష్ దాస్ మహారాజ్, రాహుల్‌దాస్ మహారాజ్, సోహన్ సింగ్, ఆనందగిరి మాత, నందినిగిరి మాత, వైదిక పాఠశాల విద్యార్థులు, జహీరాబాద్ పట్టణానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనపై గ్రామగ్రామాన

పాదయాత్ర చేపడతాం

రైతులకు సాగునీరు అందించలేని దద్దమ్మ ప్రభుత్వం.. కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలను గాలికొదిలేశారు

కార్యకర్తకు ఆపద వస్తే ఒక్క మిస్ కాల్ చేయండి.. మీ ముందుంటా -- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.అంతకుముందు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తాము ఎదుర్కొంటున్న సమస్యలు, అక్రమ అరెస్టులు, వేధింపులు, అవమానాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యకర్తల సమస్యలను సావధానంగా విన్న చింతా ప్రభాకర్ వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలన, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు త్వరలోనే గ్రామగ్రామాన పాదయాత్ర చేపడతామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలోని నాయకులే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ అంతర్గత కుమ్ములాటలతో కాలం గడుపుతున్నారని, అలాంటి నాయకులు ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రైతులకు సాగునీరు అందించలేని అసమర్థ ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిపోయిందని మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు మాత్రం తాము అధికారంలోకి వస్తే 48 గంటల కరెంట్ ఇస్తామని చెప్పారు.. రైతులకు అవసరమైన విద్యుత్, సాగునీరు అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.బీఆర్ఎస్ కార్యకర్తలకు భరోసా ఇస్తూ.. పార్టీ కార్యకర్తకు ఏ చిన్న ఆపద వచ్చినా, సమస్య ఎదురైనా ఒక్క మిస్ కాల్ చేయండి.. మీ ముందుకు వచ్చి అండగా నిలబడతానని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షలకు తావివ్వకుండా ప్రతిపక్ష నాయకులను, కార్యకర్తలను ఎవరినీ ఇబ్బందులకు గురిచేయలేదన్నారు. కానీ నేడు



కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ కార్యకర్తలను వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పుడు వారు అనుసరిస్తున్న విధానాలే భవిష్యత్తులో వారికి ఎదురవుతాయని హెచ్చరించారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అదే సమయంలో పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమములొ సి డి సి మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గడిల సుధీర్ రెడ్డి కోడూరి రమేష్ కుందనరాజు పట్టణ పార్టీ అధ్యక్షులు చిల మల్లన్న సీనియర్ నాయకులు చింత సాయినాథ్ ఆత్మకూరు నగేష్ స్థానిక సర్పంచ్ తొంట కిష్టయ్య స్థానిక మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి గడ్డమీద సత్యనారాయణ మాజీ ఎంపీటీసీలు సత్యనారాయణ యాదవ్ అమరేందర్ రెడ్డి సుధాకర్ మాధవరెడ్డి శివకుమార్ అల్లం లలిత అహ్మద్ అశోక్ పండరి సర్పంచులు రవికుమార్ కృష్ణారెడ్డి సంతోష్ గౌడ్ ప్రమోద్ నవీన్కుమార్ నాగరాజు గుడ్ల లక్ష్మణ్ యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ నగేష్ యాదవ్ బిఆర్ఎస్వి ఇన్చార్జ్ శ్రీహరి నిజాముద్దీన్ సలావుద్దిన్ పాండు నాయక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మాజీ సర్పంచ్లు మాణిక్ రాములు దశరథ్ నగేష్ సిద్ధన్న సంగమేష్ కరుణాకర్ సంఘన్న శేఖర్ రాములు నాయకులు యాద గౌడ్ శంభు ప్రసాద్ నబీమియా జైపాల్ శ్రీనివాస్ రెడ్డి రఫీ షబ్బీర్ రమేష్ పాషా రవి శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

జహీరాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ వర్కర్ల తొలగింపు పై సచివాలయంలో సిఐటియు వినతి

- వైద్యారోగ్య శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయంలో వినతి - కార్మికులను తొలగించకుండా సమాచారం సేకరించి చర్యలు తీసుకుంటామన్న అధికారులు- కార్మికులను తొలగిస్తే ఉద్యమం

- మెడికల్ ఉ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) - రాష్ట్ర అధ్యక్షులు భూపాల్

జహీరాబాద్, నవంబర్ 03(ప్రజా జ్యోతి న్యూస్)

ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను తగ్గిస్తామని లేదా తొలగిస్తామన్న అంశం పై మెడికల్ ఉ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో హైదరాబాదు సచివాలయం లోని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ప్రిన్సిపాల్ సెక్రెటరీ కార్యాలయంలో వినతి పత్రాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ హస్పిటల్ లో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తామంటే ఊరుకునేది లేదని కార్మికులను తొలగించ కుండా చర్యలు తీసుకో వాలని కార్మికులను యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వంద బెడ్ల కెపాసిటీ ఉన్న హాస్పిటల్ పేరుతో 208 బెడ్ కెపాసిటీ ఆధారంగా తీసుకున్న కార్మికులను తొలగిస్తా మనడం సరైనది కాదని హాస్పిటల్లో ప్రస్తుతం పని చేస్తున్న కార్మికుల సంఖ్యతో కూడా ఏమాత్రం పని తగ్గలేదని పని భారం కూడా విపరీతంగా ఉందని హాస్పిటల్ విస్తీర్ణం, బిల్డింగులతో పోలిస్తే ప్రస్తుతమున్న కార్మికుల పని విపరీతంగా ఉందని ఏ రకంగా కార్మికుల్ని తొలగిస్తారని అన్నారు. తక్షణమే



కార్మికులను తొలగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవా లని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తా మని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా అధికారులు స్పందిస్తూ ఆ రకంగా తొలగించడానికి లేదని అవసరమైన సమాచారం సేకరించి చర్యలు తీసుకుంటా మని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో హాస్పిటల్ యూనియన్(సిఐటియు) అధ్యక్షులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, ప్రధాన కార్యదర్శి ఎలీషా, నాయకులు పవన్, వసీం, సబితా తదితరులు పాల్గొన్నారు.